## ప్రతినిధులకు సూచనలు

✦ 5-08-2011లోగా ప్రతినిధి రుసుము రూ. 300/- చెల్లించిన వారికి రెండు సభా ప్రాంగణాలలో ఏర్పరచిన రిజిస్ట్రేషన్ కౌంటర్లలో 13వ తేది ఉదయం 7-00 గంటల నుంచి గుర్తింపు కార్డులు మరియు ఉపాహారం, భోజనం, జ్ఞాపిక, మహాసభల ప్రత్యేక సంచిక 'తెలుగు వెన్నెల' కోసం కూపన్లు అందచేయటం మొదలౌతుంది.

✦ వసతి ఏర్పాట్లు స్వయంగా ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది.

✦ 5-08-2011 తర్వాత గాని, సభలలో అప్పటికప్పుడు గాని, ప్రతినిధి రుసుము చెల్లించిన వారికి ఉపాహారం, భోజనం, ప్రత్యేక సంచికలు మాత్రమే అందించగలమని మనవి.

✦ తుమ్మలపల్లి కళా క్షేత్రం విజయవాడ బస్ స్టేషన్ మరియు రైల్వే స్టేషన్ లకు సమీపంలో ఉన్నది. ఎస్.వి.ఎస్ కళ్యాణ మండపం విజయవాడ బెంజ్ సర్కిల్ కు సమీపంగా బస్ స్టేషన్ మరియు రైల్వే స్టేషన్లకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. సిటీ బస్‌లు ఆటోలు విరివిగా దొరుకుతాయి.

**మహాసభల వివరాలకు :**

గుత్తికొండ సుబ్బారావు : 9440167697, 9491100559,
E-mail : guttikondasubbarao@gmail.com

డా,జి.వి. పూర్ణచందు : 9440172642, 9490865365
E-mail : purnachandgv@gmail.com

శ్రీ టి. శోభనాద్రి : 9440524305
శ్రీ కె.వి.ఎల్.ఎన్. శర్మ : 9963668247
డా. గుమ్మా సాంబశివరావు : 9849265025
శ్రీ మతి భమిడిపాటి బాలా త్రిపుర సుందరి : 9440174797
డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ : 9440346287




"కృష్ణాజిల్లా రచయితల సంఘం" ఆధ్వర్యంలో

# ప్రపంచ తెలుగు రచయితల రెండవ మహాసభలు

"చరిత్ర - సంస్కృతి - సాంకేతికత : రేపటి అవసరాలు"

2011 ఆగస్టు 13, 14, 15 తేదీలలో
విజయవాడ ఎస్ వి ఎస్ కళ్యాణమంటపం మరియు
తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలలో

# ఆహ్వానం

రేపటి సమాజంలో తెలుగు మనుగడపై దృష్టి సారిస్తూ

# రెండవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

తెలుగువారి చరిత్ర, సంస్కృతి, సాంకేతిక రంగాలలో రేపటి అవసరాలపైన, రేపటి మనుగడపైన, రేవటి స్థితిగతులపైనా ప్రధానంగా దృష్టి పెట్టుకొని, కృష్ణాజిల్లా రచయితల సంఘం 2011 ఆగష్టు 13,14,15 తేదీలలో విజయవాడలో రెండవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణకు సమాయత్తం అవుతోంది. దేశ విదేశాలనుంచి సాహితీ వేత్తలు, భాషావేత్తలు, చరిత్ర పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, భాషాభిమానులూ, భాషోద్యమ కార్యకర్తలూ, ఒకే వేదికపైన సమావేశం అవుతున్న ఒక అపురూప సన్నివేశం ఇది.

✦ చరిత్ర పూర్వయుగానికి, చారిత్రక యుగానికి సంబంధించిన పురావస్తు పరిశోధనలు, తెలుగు నాణాలు, తెలుగు శాసనాలు, తెలుగు భాష ప్రాచీనతలను నిరూపించే పరిశోధనాంశాలు, పురావస్తు ఆధారాలను ఈసభలు పరిశీలిస్తాయి.

✦ తెలుగు సాహిత్యంలో ప్రధాన ఘట్టాలు, సంప్రదాయాలు, సాహిత్య పరిశోధనలు, బాలసాహిత్యం. నాటక, నవలా, కథా, కవితా రచనల రేపటి పరిస్థితులు. తెలుగు విమర్శ, సాహిత్యంలో నిబద్ధత, ఆధునికత, అవాంఛనీయ ధోరణులు, పత్రికా రంగంలో భాషావ్యాప్తి గురించీ పరిశీలన జరుగుతుంది.

✦ తమిళనాడు. ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర మొదలైన ప్రాంతాలలో తెలుగువారి జీవనం, భాషా సంస్కృతుల పరంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోదగిన చర్యల గురించి ప్రత్యేక చర్చ జరుగుతుంది.

✦ రేపటి అవసరాలకు తగ్గట్టుగా తెలుగు భాషా బోధన, తెలుగు మాధ్యమంలో పాఠ్యాంశాలలో చేయదగిన మార్పులు, మాతృభాషలో ప్రాథమిక విద్యపై శాస్త్రీయ అవగాహన, తెలుగు పండితులపట్ల వివక్షత లేకుండా సముచిత గౌరవాన్ని ప్రభుత్వమూ విద్యాసంస్థలూ అందించటం మొదలైన అంశాలపైన చర్చలుంటాయి..

✦ విశిష్ట ప్రాచీన సంపన్నతా హెూదా (క్లాసికల్ స్టేటస్) ప్రకటించిన తరువాత చేపట్టనున్న నిర్దిష్ట కార్యక్రమాలను హైదరాబాదులోని కేంద్రీయ విశ్వవిద్యాలయం, మైసూరులోని భారతీయ భాషా కేంద్రం. కేంద్ర సాహిత్య అకాడమి. ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ తక్కిన సంబంధిత సంస్థలు ఈ సదస్సులో ప్రతిపాదించ నున్నాయి.

✦ ఆధునిక అవసరాలకు తగినట్లు తెలుగు భాష ఆధునీకరణ, తెలుగు లిపి-కంప్యూటర్ అవసరాలు, కంప్యూటర్‌లో. తెలుగు పదజాలం, తెలుగు సాంకేతిక ఉపకరణాలు, తెలుగు యూనికోడ్, తెలుగులో వెబ్ సైట్లు, బ్లాగులూ, సోషల్ నెట్ వర్క్ సైట్లు, మొదలైన అంశాలపైన విశేష చర్చ జరుగుతుంది.

**భాషోద్యమ స్ఫూర్తితో పాల్గొనవలసిందిగా అందరికీ ఆహ్వానం**

| | | | |
|---|---|---|---|
| **మండలి బుద్ధ ప్రసాద్** | **పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్** | **గుత్తికొండ సుబ్బారావు** | **డా॥ జి.వి. పూర్ణచందు** |
| గౌరవాధ్యక్షులు | కార్య నిర్వాహక అధ్యక్షులు | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |

## కార్యక్రమం

1. **ప్రారంభ సభ :**
వేటూరి సుందరరామమూర్తి సభా ప్రాంగణం
13-08-2011 శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ బస్ స్టేషన్ దగ్గర గల తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరుగుతుంది.

2. **"చరిత్ర - సంస్కృతి - సాంకేతిక : రేపటి అవసరాలు" అనే అంశంపై 22 సదస్సులు :**
13-08-2011 శనివారం మధ్యాన్నం 2.00 గంటలనుండి. 15-08-2011 సాయంత్రం 6-00 వరకు విజయవాడ బెంజ్ సర్కిల్ దగ్గర గల ఎస్.వి.ఎస్ కళ్యాణమండపంలోని రెండు సభా ప్రాంగణాలలో ఏకకాలంలో జరుగుతాయి. దాదాపు 200మంది ప్రముఖ సాహితీ వేత్తలు, పరిశోధకులు, నిపుణులూ ఈ చర్చలలో పాల్గొంటారు

★ మొదటి అంతస్థు : శ్రీశ్రీ సభా ప్రాంగణం
★ రెండవ అంతస్థు : కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సభా ప్రాంగణం
ప్రతినిధుల కవిసమ్మేళనాలు ప్రతిరోజూ సాయంత్రం సమయాలలో ఉంటాయి

3. **అష్టావధానం, భువనవిజయం, ఆశుకవితా విన్యాసం మరియు తెలుగు వైభవాన్ని చాటే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు :**
ప్రతిరోజు, సాయంత్రం 6-00 గంటలనుంచి వేటూరి సుందరరామమూర్తి సభా ప్రాంగణం, తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగుతాయి

4. **'తెలుగుపున్నమి'** పరిశోధనా గ్రంథం, 'తెలుగు వెన్నెల' మహాసభల ప్రత్యేక సంచిక, కృష్ణాజిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే. ముక్కామల నాగభూషణం శతజయంతి సందర్భంగా వారి రచనల సి.డి.లు మరియూ అనేక మంది ప్రతినిధులైన రచయితల గ్రంథావిష్కరణలు ఉంటాయి.

5. పూర్తి కార్యక్రమాల వివరాలు సభా ప్రాంగణంలో రిజిష్ట్రేషన్ సమయంలో అందుతాయి.

6. తెలుగు సాహిత్యాన్ని, సంస్కృతిని సుసంపన్నం చేసిన 700మంది తెలుగు ప్రముఖుల చిత్రపటాలతో విజయవాడ ప్రధాన వీధుల అలంకరణ, సభాస్థలిలో తెలుగు ప్రాచీనతను చాటిచెప్పే పురావస్తు ప్రదర్శన ఉంటాయి

7. విజయవాడ మారుతీ నగర్‌లోని కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ నివాసంలో ఆయన జీవిత చరిత్రను తెలిపే ఫొటోల ప్రదర్శన ఉంటుంది.